# పునాది

అంగర వెంకటసత్యనారాయణరావు

**సాయంత్రం** అయిదయింది. సూరయ్య లైబ్రరీలో కూర్చొని పేపరు చదువుతున్నాడు. ఆరు దగ్గరవగా పరాంకుశం వచ్చి సూరయ్యని పలకరించేడు.

"ఏం, పరాంకుశం! ఎప్పుడూ లేడు ఇవాళ ఇంత లేటు. నువ్వు రాకపోవడం వింది లైబ్రరీ చిన్న పోయింది."

"బాబాయ్! ఏం చెప్పను—దిన చర్యలలో ఉండే దినదిన గండాల గురించి. నువ్వు రిటైరై కూర్చు న్నావు. ఇటు కొడుకులూ, అటు కోడళ్ళూ అంతా రెండు చేతులా సంపాదిస్తున్నారు. అన్నీ వాళ్ళే చూసు కుంటున్నారు. నువ్వు పూచిక పుల్ల కూడా కదప నక్కర్లేదు. హాయిగా వేళకి ఇన్ని నేతి పేపుడు ముక్కలు, పెసరపొడి, గట్టి పెరుగు వేసుకొని తింటావు. లైబ్రరీకి వెళ్ళి పేపర్లు వగైరా చూస్తావు. మూడు కోవెళ్ళకి వెళ్ళి పురాణాలు వింటావు."

"ఏమిటో నీ మీద పడ్డ ఆ కార్యభారం?"

"అన్నీ అందరికీ తెలిసినవే. రోజువారీ ఇబ్బం దుల్లో పడి నలిగి పోతున్నవాళ్ళు నలిగిపోతూనే ఉన్నారు. నలిపేస్తున్న వాళ్ళు నలిపేస్తూనే ఉన్నారు. నీలాంటి విశ్రాంతిదార్లు అవన్నీ వింటూనే ఉన్నారు తియ్యటి కక్కురాలు తింటూనట్టు.

పొద్దుటే వీధిలో కెళ్ళి చూడు. ఎవడి చేతిలో చూసినా ఒక డబ్బానో, ఒక సీసానో, ఒక సంచీనో ఉంటుంది. ఎడం చేతిలో రేషన్ కార్డు. ఇదీ వరస. మచ్చుకి నాలుగు విశేషాలు చెబుతా, విను.

పక్కవీధిలో కిరసనాయిలు పోస్తున్నాట్ట?

అంతా పరుగు —

దీని తస్సాదియ్య. పూరు తెల్లవారి ఏడైనా కాలేదు. ఇంత పెద్ద క్యూ. చూస్తే అంతా రాత్రి వచ్చి కూర్చున్నట్టున్నారు — ఒక సన్నివేశం.

అయ్యా! పంచదార ఇస్తున్నాడా?

ఇచ్చేడు. ఇదుగో, తెచ్చుకున్నా.

బాగుందా?

నా బొందలా ఉంది. అంతా ముద్ద. తుక్కు, రవ్వ, రష్టు, మష్టు, వాడి వళపపురం. అక్కడితో సరిపోయిందా! దానితోకూడా గొడ్లు తినలేని గోధుమ పిండి, చీమలు ముట్టని పెసగపిండి, అంట్లు తోమ డానికీ పనికిరాని చింతపండు తీసుకోవాలట తప్పని సరిగా. పైగా సరుకు ఇంత నాసిగా ఉందేమయ్యా అంటే — ఆఫీసు కెళ్ళి చెప్పుకోండి దమ్ముంటే— లదీ సమాధానం — రెండో సన్నివేశం.

పిల్లలంతా పరిగెడుతున్నారు. అక్కడ కంట్రోలు ధరకి నోటుపుస్తకా లిస్తున్నారట?

ఆనే అనుకుంటూ—

నాకు అర డజను దస్తాలు, అర డజను అర దస్తాలు. ఇవిగో డబ్బులు—ఇదుగో స్కూలు వాళ్ళ చీటీ.

అమ్మలూ! నాలుగు రోజు లాగిరా.

స్టాకు వచ్చిందన్నారు.


వచ్చింది, అయిపోయింది కూడాను.

పదివేల పుస్తకాలు వస్తాయనీ, ఇవాళ, రేపు పిల్లలం కిస్తారనీ పేపర్లో పడిందే?

అమ్మలా! పేపర్లో పదివేలా పడ్డాయి. కాని మా డిపోకి వచ్చినవి పది వందలే.

మిగతావో?

బజార్లో అమ్ముతారు. వీటికి తెల్ల అట్ట లుంటాయి, వాటికి నల్ల అట్ట లుంటాయి. ఇది అరవై పైసలు, అది రెండూ అరవై. అంతే తేడా — మూడో సన్నివేశం.




కిరసనాయిలు వెలగటం లేదట?

అవును. నీళ్ళలో కిరసనాయిలు కలిపేస్తున్నారట.

సిమ్మెంటు కల్తీట?

అందుకే నిన్న కట్టిన బ్రిడ్జి ఇవాళ పడుకుం టూందట. పంట కాలువల గవర్నమెంటు మరా మత్తులకి కేటాయించిన సిమ్మెంటు బస్తాలు ఎక్కడో యిలాకా గోడౌన్లలో దూరి, చీకటిపడ్డాక గుడ్లగూబల్లా ఎగిరిపోతున్నాయట— నాలుగో సన్నివేశం.

మందుల్లో కల్తీట?

అదేనండీ రెండు రకాల మందుల్లోనూ...

అంటే?

ప్రాణాన్ని కాపాడవలసిన మందుల్లోనూ, ప్రాణాన్ని తీసే 'మందు' లోనూ — మరో సన్నివేశం.

ఇదీ రోజువారీ కథ, బాబాయ్? అసలే డబ్బుకి ఇబ్బంది. ఉన్న డబ్బుకి సరుకు ఇబ్బంది. ఆ ఉన్న సరుకు బతికున్న వాళ్ళు తినడానికి ఇబ్బంది. అయితే ఇన్ని రకాల మనుషుల్లో ఉన్న రాక్షసులు మనుషుల్ని పీక్కు తింటూంటే, వాళ్ళని కనిపెట్టి, పట్టుకొని, ఒక తడాఖా తీసేవాడే లేడా? అని నే నొకసారి అడిగితే ఒకాయన అన్నాడూ —

"ఏముందీ—వంటకి సామాను లిచ్చేవాడు, వంట చేసేవాడు, వడ్డించేవాడు— వీళ్ళు ముగ్గురూ వాసుకికి తోక దిక్కు కాసేరుట. తినేవాడు తలకాయ పట్టుకున్నాడుట. ఇంక ఆ క్షీర సాగర మథనం యొక్క ఫలితం ఏమిటో వూహించు బుర్ర రెండు కాళ్ళ సందునీ దూర్చి."

"అయితే, బాబాయ్! నాకుతెలియక అడుగుతాను. నీ చిన్నప్పటి రోజులు నిజంగా బంగారు రోజు లనుకునే వారు. ఎక్కడా ఒక పొల్లు మాట వినపడేది కాదనీ, ఒక పొల్లు పని కనపడేది కాదనీ, ఇంకా అందరికీ రెండు పూటలూ అయిదు వేళ్ళూ నోట్లోకి పోయేవనీ అనుకునే వారు."

"నువ్వన్నది కొంతవరకూ నిజం. అప్పుడు చాలా మంది మంచివాళ్ళు కొద్దిమందే చెడ్డవాళ్ళు ఉండడం వించి చెడు పని లెక్కడో జరిగేవట. అయితే చెడు పని ఒకటే కదా అని వూరుకుంటే ఏదో సామెత చెప్పినట్లవుతుంది. ఒకడికి కాలుమీద కురుపు వేసిం దట. అశ్రద్ధ చేసేడు. డాక్టరుకి చూపిస్తే కాలు తీసేస్తే మనిషి బతుకుతా డన్నాడట. అబ్బో! కాలు తీసేస్తే ఎలాగండీ. ఏదో మందులు వేసి నయం చెయ్యండి అన్నాడట రోగి తండ్రి. ఫలితం ఏమైందో ఈజీగా వూహించవచ్చు."

"ఎక్కడో నూటికీ, కోటికీ అలాటి దొక టుండచ్చు. దానివల్ల ..."

"ఆగు! నీ కో కథ చెప్తా. నిజంగా జరిగిందే. వింటావా?"

"తప్పకుండా."

• • • •

"వెనకటికి — అంటే నా చిన్న తనంలో జరిగిందని మా అన్న చెప్పేవాడు. సర్కారు జిల్లా ఒకదానిలో లింగాల పల్లి ఒక గ్రామం. గ్రామం అంటే పల్లె కాదు. ఇరవై ముప్పై గ్రామాలకి కూడలి. ఆ వూళ్లో మామూలుగానే పెద్దమనుషులుండేవారు. అంటే మునసబు, కరణం, షావుకారు, పూజారి, అప్పిచ్చువాడు, వైద్యుడు వగైరా. మేకల మందలాంటి జనాన్ని ఆకూ అలముతో మేపుతుండే వారు ఆ మేకల వాళ్ళు. షావుకారు చాలా సంపాదించేడు. అతను భక్తుడు. కనీసం నెల కోసారైనా తిరపతి వెళతాడు.

ఒకసారి లింగాల పల్లికి ఒక స్వామీజీ వచ్చాడు. రావడం అంటే షావుకారు తీసుకొచ్చేడు, ఒక పుణ్య క్షేత్రంలో కలుసుకుని. ఆ స్వామీజీకి వైద్యం తెలుసు. రేచీకటికీ, కామెర్లకీ గొప్ప మందులు ఇచ్చి కుదురుస్తాడు. షావుకారు భార్యకి రేచీకటి. శంకర మఠంలో ఆయనకి బస ఏర్పాటు చేసేరు. ఆయన మహా భక్తుడు. ఇరవై గంటలు పూజలోనే ఉంటాడు. వెండిసింహాసనం మీద సీతారామ లక్ష్మణుల బంగారు విగ్రహా లుంచి ఆయన నిత్యం పూజలు, నైవేద్యాలు జరుపుతుంటాడు. ఆ పీఠానికి హరిద్వారం పైడుని ఆస్తు లున్నాయట. దాని రాబడి వస్తూంటుంది. అంచేత స్వామీజీ పూజలకి గాని మందులకి గాని ఎవ్వరి దగ్గరా ఏమీ తీసుకోడు, ఇచ్చినా పుచ్చుకోడు.

అప్పటి రోజుల్లోనే మన దేశ రక్తాన్ని జలగల్లా పీల్చిన బ్రిటిషు వాళ్ళని పిలక పట్టుకొని పైకి గెంటేసి, స్వరాజ్యం సంపాదించేరు ప్రజలు. పాలివా జలగలు పట్టుకుపోతాండే రెండు వందల కోట్ల రూపాయల పై చిలుకూ మనకి మిగిలిపోయింది.

జీవితంలో మూడొంతుల కాలం జైలు కట



కటాల వెనక క్రుంగిపోయిన వాళ్ళలో చాలా మంది చనిపోయారు, స్వరాజ్యాన్ని చూడకుండానే. ఒకటే అరా మిగిలేరు. ఆ ఒకటే ఆరాతోపాటు అధికారంలోకి వచ్చిన వాళ్ళంతా జైలు కటకటాలంటే తెలియని వాళ్ళే. వాళ్ళే స్వాతంత్ర్య రథ సారథు లయ్యేరు.

నిత్యావసర వస్తువుల ఇబ్బందికి లింగాలపల్లి మినహాయింపు కాదు. మోతుబరీ పెద్దమనుషుల్ని లెక్కపెడితే చేలివేళ్ళు కొన్ని మిగిలిపోతాయి' వాళ్ళు తప్ప మిగతా జనం నిత్యం బియ్యం, పంచదార, కిరసనాయిలు వగైరా సరుకులకి నానా బాధలు పడే వారు. ఈ సంగతులు ప్రజల వల్ల వినిస్వామీజీ చాలా విచారించే వారు. మోతుబరులు ఆయన విచారాన్ని పంచుకుందికి ప్రయత్నించేవారు.

తనకొచ్చిన అంబారంలో సగానికిపైగా ప్రజలకి పంచుతున్నాననీ, రూపాయికి కొని తెచ్చినవస్తువు ముప్పావలాకి ప్రజకి ఇస్తున్నాననీ, తన రాబడిలో చాలా భాగం ప్రజలకి ధర్మం చేస్తున్నానని చెబుతూ

"సరే, మీ ఇష్టం" అన్నారు స్వామీజీ.

రెండు మూడు రోజులలోనే కొన్ని వేల మందిని సంఘ సభ్యులుగా నమోదు చేస్తూ సంతకాలూ, వేలి ముద్రలు సేకరించేరు. సభ్యత్వపు మొదటి చందా అయిదు రూపాయలు. నెలసరి చందా ఒక రూపాయి. కుటుంబ సభ్యులనుబట్టి సరుకులు పంపకం. కేవలం రవాణా ఖర్చులే వేసుకుని అమ్మకం. ఇలా ఏవేవో పథకాలు వేయబడ్డాయి.

సబ్—కలెక్టర్ వారే సివిల్, క్రిమినల్ విభాగానికి, పౌర సరఫరాల విభాగానికి, నిత్యావసర వస్తువుల పంపిణీ విభాగానికి అన్నింటికీ అధికారి.

సంఘానికి కావలసిన సరుకుల కోసం ఆయన్ని కలుసుకొని మాటాడడానికి స్వామీజీని పంప నిశ్చయించేరు అంతా.

స్వామీజీ అతి కష్టం మీద అంగీకరించేరు. కలెక్టరు వారిని కలుసుకునేందుకు స్వామీజీ ఒక నాడు బయల్దేరేరు. ఆయనతో కూడా మోతుబరు

చీటీ చూసుకొన్నా రాయన.

"భరద్వాజ పండిట్ — తమతో అయిదు నిమిషాల సమావేశం ప్రార్థిస్తున్నాడు."

"లోపలికి రమ్మను." కలెక్టరు గారి ఆజ్ఞ. బంట్రోతు ఇవతలి కొచ్చి చెప్పేడు.

బంగారు దేహవర్ణం. బలిష్టమైన శరీరం. అయిదడుగుల ఎత్తు. కాషాయ లుంగీ, సిందూర వర్ణం ఉత్తరీయం. కాళ్ళకి పావుకోళ్ళు. భుజాన సంచీ. స్వామీజీ చిరునవ్వుతో గుమ్మం వద్ద నించొని ఉన్నారు.

"రమ్మని పిలవా?" ప్రశ్నించేరు స్వామీజీ.


"రండి, రండి. కూర్చోండి."


ఒక్క నిమిషం నిశ్శబ్దం.

"సుందరంగారూ! మీ తండ్రి రామానుజం చాలా దొడ్డవాడు."

"మీకు తెలుసా?"

"మేం ఒక తల్లిబిడ్డల కన్నా హెచ్చు. ఎంతో




మోతుబరులు తమ ధర్మ గుణాన్ని స్వామీజీకి నిత్యం విన్నవించేవారు.

చాలా ఆలోచించి స్వామీజీ ఒక సమావేశం ఏర్పాటు చేసేరు. పెద్దలంతా హాజరయేరు ప్రజల తోపాటు. ఒక ప్రజా సహకార సంఘాన్ని ఏర్పాటు చేసి, తద్వారా నిత్యావసరవస్తువులు ప్రభుత్వంనుంచి సంపాదించి, ప్రజల కందజేయడం తప్పవేరేమార్గం లేదని అనుకున్నారు.

"మీరు సమర్థులు కాబట్టి ఈ కార్యభారం మీరే వహించి, పుణ్యం కట్టుకోవాలి" అన్నారు పెద్దలు స్వామీజీతో.

"నా కేమాత్రం అభ్యంతరం లేదనుకోండి. కాని, నే నిక్కడ ఉండేవాడిని కానుకదా?"

"అలా అనకండి. మీరు అనుగ్రహించి దీనిని ప్రారంభించి కొద్దికాలమైనా నడిపితే, తరవాత మీ అడుగు జాడలలో మేం నడుచుకుంటాం" అన్నారు పెద్దలు.

లెవరూ వస్తామని అనలేదు. ఆయన రమ్మనా లేదు.

మర్నాడు ఉదయం వెళ్ళి రెండు మూడు గంటల్లో తిరిగి వచ్చేసేరు. ఏం జరిగిం దన్నట్టు అంతా అత్రతత వెలిబుచ్చేరు.

"వారి దర్శనం కాలేదు. ఒక రోజులో అవుతుందా? మళ్ళీ మళ్ళీ వెళ్ళాలి."

అలా రెండు మూడు దఫాలు వెళ్ళి వచ్చేరు స్వామీజీ.

చివరికి ఒక నాటి ఉదయం తొమ్మిది గంటలకి సబ్—కలెక్టరు వారి బంగళాకి వెళ్ళారు. బిళ్ళ బంట్రోతు చేతిలో మడిచిన కాగితం ఒకటి ఉంచేరు. వరండాలోంచి హాల్లో అడుగుపెట్టి నడుస్తూ తిరిగి వచ్చి వినయంగా "ఆ బల్లమీద కూర్చోండి. ఇప్పుడే దొరగారికి చీటీ ఇస్తా" అన్నాడు.

దొరగారు ఆఫీసు కాగితాలు చూసుకోవడం అప్పుడే ముగించి లేవడానికి సిద్ధంగా ఉన్నారు. బంట్రోతు చీటీని వారి కందించేడు.

ఆత్మీయులం. చిన్నతనం అంతా ఒక కంచాన తిని, ఒక మంచాన పరుండి గడిపేం. అతను అదృష్టవంతుడు. లక్ష్మీపుత్రుడు. పెద్ద చదువులు చదివేడు. పై దేశాలు వెళ్ళి ఐ. సి. ఎస్., బారిస్టర్ పరీక్షలు పాసయ్యేడు. కలెక్ట రయేడు. నేనంటే ప్రాణం. అతను తంజావూరు కలెక్టరుగా ఉన్నప్పుడే ఆకస్మికంగా కాలుకి పెద్ద దెబ్బ తగిలింది. అందుచేత కుంటేవాడు. దురదృష్టం కొద్దీ సర్వీసులో ఉండగానే అతనికి నూరేళ్ళు నిండేయి. మీ అమ్మ శ్రీవల్లి పరమ భక్తురాలు. ఎప్పుడూ పూజలూ, దాన ధర్మాలూ. ధన్యురాలు—ఆయన కంటే ముందే వెళ్ళిపోయింది."

"చెప్పండి, చెప్పండి."

"మీ తాతగారు పాండురంగం. విద్యాధికుడు, మేధావి. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేసేడు. చదవకపోతే నన్నూ, మీ నాన్ననీ చెవి నులిమి కూర్చోబెట్టేవాడు. అంతా ఒక బంగారు కల."

"చాలా ఆసక్తిదాయకంగా ఉంది. చెప్పండి."

స్వామీజీ టైము చూసుకుని, "మీరు అనుగ్రహించిన అయిదు నిమిషాలూ అయిపోయింది— అమూల్యమైన మీ సమయాన్ని వృథా చెయ్యడం నాకు భావ్యం కాదు. ఇంకోసారి దర్శనం చేస్తా."

"ఫరవాలేదు. మీ రేదో ముఖ్యమైన పని మీద వచ్చి ఉంటారు. చెప్పండి. టైముతో నిమిత్తం లేదు."

"నేను హరిద్వారం విడిచి ఆరు మాసాలయింది. అన్నట్టు చెప్పనే లేదు. నేను సన్యాసాశ్రమం స్వీకరించాను. దేశాటనం చేస్తుంటాను. మీ డివిజన్‌లోనే ఉన్న లింగాలపల్లి పెద్దలు నన్ను కలిసి వైద్యం నిమితం రమ్మని కోరితే అక్కడకు వెళ్ళాను. ఒక నెల రోజులై అక్కడే ఉంటున్నాను."

"మీకు వైద్యం వచ్చా?"

"వృత్తి కాదనుకోండి. బ్రహ్మకపాలంలో ఉండే మా గురువుగారు వేదానందస్వామి ప్రసాదించిన ఈ విద్య ధర్మం కోసం సద్వినియోగం చేస్తున్నాను. రేచీకటి, కామెర్ల వ్యాధి—ఈ రెండింటికీ చికిత్స వారి వద్ద నేర్చుకున్నాను."

"రెండూ మొండి వ్యాధులే."

"గురు ప్రసాదానికి లొంగనిది లేదు."

"చెప్పండి."

"అందు నిమిత్తం అక్కడికి వెళ్ళిన సందర్భంలో నిత్యావసర వస్తువులు లభ్యం కాక అక్కడ ప్రజలు పడుతూన్న బాధలు విని చాలా బాధ పడ్డాను. ఏం చెయ్యగలను? నా చేతిలో ఏదీ లేదు. అందుచేత తమ దర్శనం చేసి, విన్నవించుదామని వచ్చాను. అక్కడి ప్రజలు ఒక సహకార సంఘంగా ఏర్పడి, తగిన సదుపాయం కోసం మీ వద్దకు నన్ను పంపారు. విద్యారణ్యమహర్షి చెప్పినట్టు సర్వసంగ పరిత్యాగం చేసినవాడికైనా ఒక్కొక్కప్పుడు తప్పవు ఈ లౌకిక లంపటాలు."

"అయితే రెండు మూడు రోజుల్లో సహకార సంఘాల అధికారిని అక్కడకు పంపి, నియమావళి ప్రకారం కావలసిన ఫార్మాలిటీస్ చేయించి, తగిన సదుపాయాలన్నీ చేస్తాను. ఈ లోగా తాత్కాలికంగా పెర్మిట్లు ఇస్తాను సరుకుల కోసం."

"వద్దు, వద్దు. అన్నీ అయాకే తమ సహాయం అందుకుంటాం. నేను మళ్ళీ మీ దర్శనం చేస్తాను. నిజంగా మిమ్మల్ని చూస్తే రామానుజాన్ని చూసినంత ఆనందంగా ఉంది."

కలెక్టరుగారు లేచి నించున్నారు.

"ఆయుష్మాన్ భవ!" అని ఆయన్ని దీవించి, భరద్వాజ పండిట్ వెళ్ళిపోయాడు.

వారం రోజులు గడిచేసరికల్లా లింగాలపల్లికి నిత్యావసర వస్తువుల కోటాలు దండిగా లభిస్తున్నాయి. పెద్దలు ఏవేవో పథకాలు వెయ్యనారంభించేరు. కాని, ఉక్కు మనిషి లాంటి స్వామీజీ ఏ అక్రమాలూ జరగకుండా శ్రద్ధ తీసుకుని సభ్యులకీ, ఇంకా సభ్యుల కాని పేదలకీ సరుకులుఅందేటట్టుచూస్తుండే వారు. ఆయన విమర్శకి అవకాశం ఇవ్వలేదు. ఎవరూ నోరెత్త లేకపోయేవారు. ఆయన నాలుగైదు రోజుల కోసారి కలెక్టరుగారిని కలిసి, వివరాలన్నీ తెలియ జేసేవారు.

"శ్రమ అనుకోకపోతే మరోసారి వచ్చి మీ కటాక్షం ఎలా సద్వినియోగం అవుతుందో చూడమని నా విన్నపం."

"ఎంత మాట న్నారూ! చాలా సంతోషం."

స్వామీజీతరచువెళ్ళి కలెక్టరుగారిని చూస్తూండే వారు. నెల్లాళ్ళకి సరిపోయే సరుకు పదిహేను రోజులకే వచ్చేది. పంపిణీ సౌలభ్యం కోసం మానాపురంలో మరో కేంద్రం పెట్టించేరు స్వామీజీ. పనిభారం హెచ్చయింది. హరిద్వారం నించి మరి కొందరు శిష్యుల్ని పిలిపించారు స్వామీజీ.

పని జోరుగా సాగుతూంది. పల్లెల ప్రజలకి అన్ని సరుకులూ కుప్ప తిప్పలుగా లభిస్తున్నాయి. ఎక్కడా ఫిర్యాదు లేదు. తమకు కావలసింది మించి కొనుక్కునే అభిప్రాయం లేదు. డబ్బూ లేదు పేద ప్రజలకి. లేనివాళ్ళకి ఇంకా సౌకర్యాలు చేసేవారు స్వామీజీ. అయితే పెద్దలకే ఎటొచ్చీ చిక్కు. సరుకులు హెచ్చుగా తీసుకుందామనే ఆశా ఉంది, డబ్బూ ఉంది. కాని, ఆ అవకాశం చిక్కనియ్యలేదు స్వామీజీ. ఒక కేంద్రంలోని అదనపు సరుకు మరో కేంద్రానికీ, రెండింటికీ అదనం అయినవి టౌను గొడౌనుకీ, అక్కడిది మరో దగ్గరకీ పంపుతూండే వారు స్వామీజీ.

పెద్దమనుషులు గింజుకునేవారు. గుస గుస లాడుకునే వారు. మేకల్లాంటి వాళ్ళ ద్వారా చిలక కొట్లు చేస్తూనే ఉండేవారు.

సంఘానికి మూలధనం, చందాల డబ్బూకూడా బాగా పెరిగింది.

సుందరంగారికి బదిలీ అయింది. స్వామీజీని కొత్త అధికారికి పరిచయం చేసి, కోటాలు నిరఘాటంగా సాగే ఏర్పాటు చేశారుసుందరంగారు.

ఇటు కలెక్టరుగారు, వారి సిబ్బంది, అటు రిజిస్ట్రారుగారు, వారి సిబ్బంది అంతా స్వామీజీ పనులు చకచక చేస్తూండేవారు.

పని సౌలభ్యంకోసం సంఘం తాలూకు లెక్కలన్నీ టౌను లోనే రాయించే వారు స్వామీజీ. నాలుగైదు రోజుల కోసారి స్వామీజీ కలెక్టరుగారిని, రిజిస్ట్రారుగారినీ కలవడంకోసం టౌను వెళుతూ ఉండేవారు. సరుకుల సప్లైలలో ఎప్పుడూ ఏ ఆటంకం లేదు.

పెద్దమనుషులంతా అప్పుడప్పుడు చెప్పలేని మాన లేని గాభరా పడిపోతూండేవారు.

"స్వామీజీ! వేరేవిధంగా అనుకోకండి. కొండంత ఈ ప్రజాభారం మూలాన మీ నిత్య దైవారాధనకి కొంత ఆటంకం కలుగుతుందేమో అని బాధపడుతున్నాం. మాకు సాధ్యం కాని పై పనుల భారం మీ రెలాగూ వహించక తప్పదు. అందుచేత ఇక్కడి పనులైనా కొన్ని మాచేత చేయిస్తే మీకు కొంత విశ్రాంతి, దైవారాధనకి టైము ఉంటుందని మా అభిప్రాయం. అయినా మీకు చెప్పేపాటి వాళ్ళం కాం అనుకోండి."

స్వామీజీ చిరునవ్వు నవ్వేరు.

"వెనుకటికి విద్యారణ్య మహర్షి ఏమన్నారో తెలుసా! లోకం ఆపదలో చిక్కుకున్నప్పుడు మునులు ముక్కుమూసుకుని కూర్చోడంధర్మంకాదు అన్నారు. అందుచేత..."

పెద్దమనుషులు మాట్లాడలేక పోయారు.

ఆరు మాసాలు గడిచేయి. అంతా బాగా జరుగుతూంది. అర్జెంటు పనిమీద నలుగురు శిష్యులు హరిద్వారం వెళ్ళేరు. మానాపురం నుంచి మరో ఇద్దరు మనుషుల్ని రప్పించి లింగాలపల్లి డిపో పనిలో పెట్టేరు.

"మనుషులు సర్దుబాటు కాక రెండు రోజులు కొంచెం ఇబ్బంది కలుగ వచ్చు. మీరు మాతో సహకరించాలని కోరుతున్నాను" అన్నారు స్వామీజీ, సరుకులు కొనుక్కోడానికి వచ్చిన ప్రజలతో.

"మీ దయవల్ల మాకే ఇబ్బందీలేదు,స్వామీజీ" అన్నారు ప్రజలు.

మధ్యాహ్నం టౌను నుంచి బిళ్ళ బంట్రోతు వచ్చి ఒక ఉత్తరం ఇచ్చేడు స్వామీజీకి.

"ఎవరు నువ్వు?"

"కలకటేర గోరు తమ కిమ్మన్నారు."

"సరే, వెళ్ళు."

పెద్దమనుషులంతా చుట్టూ చేరేరు ఆత్రతగా. ఇంగ్లీషులో ఉన్న ఆ ఉత్తరం యొక్క సారాంశం చెప్పేరు స్వామీజీ.

"ఈనెల కోటా ఒకటిరెండు రోజుల్లో విడిపించుకోవచ్చును. ముందు నెల కోటా కొంత ఆలస్యం అవుతుంది. ప్రస్తుతం స్టాకు బాగానే ఉంది. అందుచేత మీ సదుపాయంకోసం రెండుకోటాలూ విడిపించుకోమని నా సలహా — సబ్ కలెక్టర్."

ఇదీ కలెక్టరుగారి తాఖీదు.

"ఆయన చాలా ఉదారుడు. కాని ఆయన సలహా పాటించడానికి చాలా ధనం అవసరం కదా" అన్నారు స్వామీజీ ప్రజలతో.

బంగారపు పిచికెలు రెక్కలు ముడిచేసుకున్నాయి.

"మూలధనంలోది కొంత తీస్తే?!" కొందరు పెద్దల సలహా.

"ఏంటంటూ న్నారూ? ప్రజల డబ్బు ఖర్చు పెట్టే కన్న దేవుడిని బాధపెట్టినా ఆయన బాధ పడడు. పైగా సంతోషిస్తాడు కూడాను. అంచేత నా పీఠంలోని ఉన్న జవాహిరీ కొంత గవర్నమెంటు బాంకిలో ఉంచి సొమ్ము సమకూరుస్తాను. దీనికి మీ కెవ్వరికీ అభ్యంతరం లేదనుకుంటా?"


అంతా విభ్రాంతులై పోయారు. మొహమొహాలు చూసుకున్నారు.

"మీ రలా సెలవిస్తే మేం చెప్పగలిగే దేం ఉంది?" పెద్దల వినతి.

"పూజారిగారూ! రెండు రోజులపాటు మీరు నాకు బదులుగా దైవార్చన కొనసాగించండి. డాక్టరుగారూ మునసబుగారూ! మీరంతా కలిసి ఈ రెండు రోజులకీ శ్రమ అనుకోకుండా సరుకు పంపిణీ కార్యక్రమం సాగించండి. సరుకులు ఆట్టే లేవు కాబట్టి మీకు ఆట్టే శ్రమ ఉండదు. అయినా ప్రజలకి ఇబ్బంది కలగకూడదు. రెండు రోజుల్లో రెండు కోటాలూ ఇక్కడ చేరే ఏర్పాటు చేస్తాను. బహుశా రేపే ఒక కోటా రావచ్చు. దింపించి పంపిణీ చేసే భారం మీరు మరోలా అనుకోక వహించాలి."

"చిత్తం" అన్నారు పెద్దలు.

సాయంత్రం పాత శిష్యుణ్ణి వెంట బెట్టుకొని



అక్బర్ సభా భవనం

ఫోటో: ఫణికప్ప నాగేశ్వరరావ

వెళ్ళేరు స్వామీజీ కలెక్టరుగారిని కలుసుకోడానికి. దేశవాళీ కొత్త శిష్యుణ్ణి మఠంలో అట్టే పెట్టేరు.

మర్నాడు ఉదయం దేవతార్చన నిమిత్తం పూజారి వచ్చేడు. వెండి సింహాసనం, బంగారు విగ్రహాలు చూసి గాభరా అయిపోయేడు పూజారి. కొత్త శిష్యుడు నైవేద్యం తయారుచేసేడు.

పూజ, నైవేద్యం అయేయి. పెద్దలంతా వచ్చి ప్రసాదం తీసుకున్నారు. వెండి సింహాసనం, బంగారు విగ్రహాలు, అమ్మవారి ముత్యాల హారం చూసిన పెద్దలకి కళ్ళు జిగేలు మన్నాయి.

స్వామీజీ చిత్తశుద్ధినీ, త్యాగ నిరతినీ, ప్రజల కోసం ఆయన పడే శ్రమనీ తల్చుకొని ఒకరి మొహాలొకరు చూసుకున్నారు, నేరం చేసిన వాళ్ళలా.

నాలుగు రోజులైంది. స్వామీజీ ఇంకా రాలేదు.

"వుత్తరం కావద్దా?" ఒకరు.

"మనిషైనా రావద్దా!" మరొకరు.

"కనీసం కబురైనా పంపద్దా!" ఇంకొకరు.

అయిదో రోజున కలెక్టరు వారి కార్యాలయానికీ, రిజిస్ట్రారు వారి కార్యాలయానికీ వెళ్ళి కనుక్కున్నారు. స్వామీజీ గురించి తెలియదన్నారు వాళ్ళు.

సుమారు లక్ష రూపాయల మూలధనం, చందాల డబ్బు, సుమారు అర్ధలక్ష తెలుపు లాభం, ఇంత అని తెలియని నలుపులాభం, మొత్తం అంతా బాంకులోంచి దఫదఫాలుగా నిష్క్రమించింది.

పెద్దమనుషులకి నడ్డి విటుక్కుమంది. తిరిగి వచ్చేరు. ఏదో పేరాశతో, దురాశతో కొట్టుకోడానికి సిద్ధంగా ఉన్న పెద్ద మనుషులతో అన్నాయి వెండి సింహాసనాన్ని అధిష్ఠించిన బంగారు విగ్రహాలు.

"నాయనలారా! మమ్మల్ని బంగారు దేవుళ్ళని అనుకొని ఇంకా మోసపోకండి."

పెద్దమనుషులకి కళ్ళు చీకట్లు కమ్మాయి. తీగ లాగడానికి దమ్ము లేకపోయినా ఎలాగో డొంకంతా కదిలింది.

ఉన్నత వర్గాలలో పెద్ద సంచలనం కలిగింది. పెద్ద కేసులూ, దర్యాప్తులూ ఎన్నో జరిగాయి. కాని కొసకేం జరిగిందో ఎవడికీ తెలియలేదట.

స్వామీజీకి ఇది 'కూర్మావతారం' అనుకున్నారు ప్రజలు.

● ● ● ●

"అదయ్యా కథ" అన్నాడు సూరయ్య.

"అయితే అతని కేం కాలేదా?" పరాంకుశం.

"కావడాని కేముంది? పాలక వర్గంలో ఒక పెద్ద వాడికి పెదనాన్న అవుతాడట ఈ భరద్వాజ పండితుడు. ఇప్పుడైనా బోధపడిందా, లేదా?"

"అయితే ఇప్పటి ఘనకార్యాలకి ఆ నాడే పడ్డాయన్న మాట పునాదులు?!"

ఇద్దరూ లేచేరు. ముసలాయన తువాలూ, పడుచాయన రుమాలూ దులుపుకున్నారు. ★